16skl13:16skl13.qxd 15-10-2026 21:52 Page 1



## ఆధ్యాత్మిక బాటలో యువత... ఆదర్శంగా బీపీ కాలనీ యువత!



**కంచిలి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

నేటి యువతలో కొందరు చెడు మార్గాల వైపు పయనిస్తుండగా, కంచిలి బీపీ కాలనీకి చెందిన యువకులు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి ఏటా వినాయక చవితి, దసరా నవరాత్రి ఉత్సవాలను ముందుండి నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం భక్తుల నుంచి విరాళాలు సేకరించడంతో పాటు, యువకులు సైతం తమ వంతుగా భారీగా చందాలు అందిస్తూ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా అమ్మవారి పూజలు నిర్వహిస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు. యువత అంతా ఐక్యంగా ముందుకు సాగుతూ భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతలో భక్తిభావంతో పాటు ఐక్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్న బీపీ కాలనీ యువకుల కృషి అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

## స్థానిక సమరంలో విజయం సాధించాలి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండలం బూర్జపాడు పంచాయతీలో ఈశాన్య ప్రాంతమైన డొంకూరు, కేశుపురం, ఈదుపురం, ధర్మపురం ప్రాదేశిక, సర్పంచ్ అభ్యర్థులు స్థానిక ఎన్నికల నిమిత్తం మండల నాయకులు సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, దక్కత కామే శ్వరరావు, దక్కత ఢిల్లీరావు, పి.బాబ్జీ, డి.శ్రీనివాస్, ఎం.సూర్య నారాయణ, ఎస్.సహదేవ్ రెడ్డి, పి.దుర్యోధన, డి.సూర్యనారాయణ, ఎ.మాధ వ రెడ్డి, బి.ప్రసాద్, కె.గోపి, ఎం.నారాయణ, డి.రామా రావు, ఆర్. ధర్మారావు, చంద్రశేఖర్, లోహిదాస్, గిన్ని బాలరాజు, ఇ.సారధి, పంచనన, కృష్ణ, మోహన్, బాబూరావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**ఇచ్ఛాపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రత్యేక అధికారి సమగ్ర శిక్ష అభియాన్ ఏసిపి వేణుగోపాలరావు గురువారం మున్సిపాల్టీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన ఏర్పాట్లును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈవీఎంలను భద్రపరుచు గది వద్ద భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు. పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ సమావేశ మం దిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలు ప్రకారం పారదర్శకంగా నిర్వహించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవరసమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.వెంకటరావు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్.రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నడకే దివ్య ఔషధం.. ఆరోగ్యానికి ఆయువుపట్టు

### ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా, ఉత్సాహంగా, నిత్య యవ్వనంగా ఉండాలంటే నడకను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నడక శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, మెదడు చురుకుదనానికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. నడవండి.. నడిపించండి.. నవశకానికి నాంది పలకండి' అనే నినాదంతో 40 ఏళ్ల క్రితం ఏర్పాటైన వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ అనేక కార్యక్రమాల ద్వారా పురోగతి సాధించిందని, సామాజిక సేవలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తోందని ఆయన ప్రశంసించారు. నవంబర్ 1వ తేదీన శ్రీకాకుళంలో నిర్వహించనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరుకావాలని కోరుతూ గురువారం స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సూర శ్రీనివాసరావును ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనతో సమావేశమై కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతిరోజూ కొంత సమయం నడకకు కేటాయించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సూర శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. నవంబర్ 1న జరగనున్న 40వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడ, గేదెల లక్ష్మి, పిజి గుప్తా, ఎస్ సంజీవరావు, జి.జగ్గారావు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలోనూ మహిళలు ముందుండాలి

**వీరఘట్టం, అక్టోబరు 15, ప్రభాతవార్త :**



మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నట్లుగానే వ్యవసాయ రంగంలో కూడా ముందుండాలని డి ఆర్ సి ఏ డి ఏ శారద అన్నారు. గురు వారం కుంబిడిచ్ఛాపురంలో మహిళా కిసాన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో కూడా కొత్త విధానాలను ఆచరిస్తూ అన్ని మెలకువలు పాటిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను నేర్చుకుంటూ కొత్త రకాలను సాగు చేస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రస్తగుంటబై. కేవీకే నుంచి వచ్చిన అగ్రోణమి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డా. కే స్రవంతి మాట్లాడుతూ కేవీకేలో అందుబాటులో ఉన్న కొత్త వంగడాలను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. వై ఎల్ ఎం 64 నువ్వుల విత్తనాలు వినియోగించుకోవాలని తెలిపారు. అనిమల్ హస్బండ్రీ సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డా.జి అను మాట్లాడుతూ నాటు కోళ్లు పెంపకం, వనరాజ గేటు రాజా కోళ్ల పెంపకంలోని మెలుకువలు పాటిస్తూ మహిళలు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ఈ కోళ్ల పెంపకం మీద కెవికెలో శిక్షణ కార్యక్రమాన్ని కూడా అందుబాటులో ఉంచినట్లుగా తెలిపారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు. ఉద్యానవన శాఖ అధికారి సంధ్య మాట్లాడు తూ కిచెన్ గార్డెన్ విత్తనాలు 10 రకాల విత్తనాలు 60 రూపాయల కిట్టును అందుబాటులో ఉంచామని రైతు లు దీన్ని వినియోగించుకొని కిచెన్ గార్డెన్‌ని ఎక్కువ శాతం ఇళ్ల వెనకాల ఖాళీ స్థలాల్లో పెంచాలని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రంగ లక్ష్మి మండల ప్రకృతి వ్యవసాయ యాంకర్ సింహాచలం విఏ సింధుజ ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజే శ్వరి ప్రకృతి కవ్యవసాయ సిబ్బంది పెద్ద ఎత్తున మహిళా రైతులు పాల్గొన్నారు. మంచి వ్యవసాయ పద్ధతులను పాటించిన ముగ్గురు మహిళల రైతులు బిడ్డిక సావిత్రమ్మ, కురంగి గౌరీ, బిడ్డిక లలితకు సన్మానించారు.

## మండలంలో16 ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్ ఖరారు

**సీతంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

సీతంపేట మండలంలో నిర్వహించే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు అయినట్లు ఎంపీడీవో బీబీ మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి సీతంపేట 3 ఎస్టి, దారపాడు ఎస్టి మహిళ, దోనుభాయి ఎస్టి మహిళ. శంభాం ఎస్టీ మహిళ. సీతంపేట 2 ఎస్టీ మహిళ, కుడ్డపల్లి ఎస్టి, గోయిది ఎస్టీ మహిళ, కడగండి ఎస్టి, పెదరామ ఎస్టి, పెద్ద పోల్ల ఎస్టి ఉమెన్, చిన్న బగ్గా ఎస్టి, పూతికవలస ఎస్టీ, అడ్డుబంగి ఎస్టి, సీతంపేట1 అన్ రిజర్వుడ్ మహిళ, కుశమి ఎస్టి మహిళ, కోడిస ఎస్టి ఎంపీటీసీ స్థానాలు అభ్యర్థుల పోటీ చేయడానికి రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాప్తికి ఆయా ఎంపిటిసి స్థానాల అభ్యర్థులు పోటీ చేయవచ్చున్నారు.

## వృద్ధాశ్రమానికి విరాళం

### సీతయ్య ఫౌండేషన్ సేవలకు చార్లెట్ ప్రవాసాంధ్రుల చేయూత

**కంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**



వృద్ధాశ్రమంలో ఉంటున్న అనాథలు, నిరాశ్రయ వృద్ధుల సేవలకు చేయూతనందిస్తూ అమెరికాలోని చార్లెట్ నగరంలో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు తమ ఉదారతను చాటుకున్నారు. సీతయ్య ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు మద్దతుగా రూ.1,00,948 విరాళాన్ని అందించారు. పలాస పట్టణానికి చెందిన అందవరపు నాగేశ్వరరావు గతంలో వృద్ధాశ్రమ సేవల్లో భాగస్వామ్యం పంచుకున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా చార్లెట్ నగరానికి వెళ్లిన ఆయన, అక్కడ స్థిరపడిన ప్రవాసాం ధ్రులను వయోవృద్ధుల సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఆయన అభ్యర్థనకు స్పందించిన ప్రవాసాంధ్రులు వృద్ధాశ్రమ సేవలు నిరంతరంగా కొనసాగేందుకు శాశ్వత నిధి రూపంలో ఈ విరాళాన్ని అందించారు. విరాళాన్ని అందించిన దాతల్లో టంకాల మనోజ్-దీపిక దంపతులు, భూమా శ్రీరామ్-నాగిని దంపతులు, నాగమల్ల శ్రీనివాసరావు-రాజశ్రీ దంపతులు, రేపాల అరుణ, పాలకూరి రాము-రాధిక దంపతులు, కొత్త అనిల్ కుమార్-లక్ష్మి దంపతులు, అందవరపు సాహితీ, మదపాకుల వెంకట్-విజయలక్ష్మి దంపతులు, చౌత వీరభద్రాచారి-కామేశ్వరమ్మ దంపతులు ఉన్నారు. వృద్ధుల సేవలను గుర్తించి ఉదారంగా విరాళం అందించిన ప్రవాసాంధ్రులందరికీ సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుళ్ల రమేష్, గుళ్ల మోహనరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో నిరాదరణకు గురైన వృద్ధులకు అండగా నిలిచేందుకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు పైల దేవదాస్ రెడ్డి పరామర్శ



**కంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ఇటీవల మృతి చెందిన కంచిలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాలుగు కుటుంబాలను కంచిలి మండల మాజీ ఎంపీపీ, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు పైల దేవదాస్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కంచిలి మండలం ఎం.ఎస్. పల్లి పంచాయతీకి చెందిన బొండాడ ద్రాక్షాయని (10) బ్లడ్ క్యాన్సర్‌తో మృతి చెందగా, అదే పంచాయతీకి చెందిన చిదంబర్ పండా మాతృమూర్తి ఖలీ పండా (70) దీర్ఘకాలిక పక్షవాతంతో మృతి చెందారు. అలాగే జె. బెల్లుపడ పంచాయతీ మాజీ సర్పంచ్ రౌతు లక్ష్మీనారాయణ సతీమణి రౌతు కుమారి (60) శ్రీకాకుళంలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జె. బెల్లుపడ తాజా మాజీ సర్పంచ్ ఆయుధం జయరాం బావమరిది, ఖోండదేవిలి గ్రామానికి చెందిన ఎలగల హరికృష్ణ (40) ఆకస్మికంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలకు వెళ్లిన పైల దేవదాస్ రెడ్డి, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి కొనపల సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బుద్దెపు విశ్వనాధం రెడ్డి, కోరికాన వెంకటరావు, చిట్టిబాబు, మాజీ సర్పంచ్ నిత్యా జన్ని, జగన్నాథ్ బేహెరా, బదకల గోపాలు, బిసు గౌడో తదితర పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం

**సంతకవిటి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**



శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు నజీర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు హాజరయ్యారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్న సమావేశంలో పలాస నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో టీడీపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా నాయకులతో చర్చించటం జరిగింది. ఆయా గ్రామాల్లో పార్టీ పరిస్థితిని వివరించి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు తెలియపరచడం జరిగింది. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందనే ధీమా వ్యక్తపరిచారు. అలాగే పలాస ఎమ్మెల్యే స్వగృహంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో, ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో టీడీపీ బలహీనంగా ఉన్న కొన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన పరిస్థితులను వారికి వివరించి, ఆయా గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గట్టి భాను పాల్గొన్నారు.

## వెండి నాణెంపై అబ్దుల్ కలాం సూక్ష్మ చిత్రం



**రాజాం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

రాజాం పట్టణం కస్పా వీధికి చెందిన స్వర్ణ కళాకారుడు, మైక్రో ఆర్టిస్ట్ ముగడ. జగదీష్ అద్భుత ప్రతిభను కనబరిచాడు. భారతరత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని వెండిపై చేతితో చెక్కి అబ్బురపరిచాడు. దీనిని తయారు చెయ్యడానికి రెండున్నర గంటల సమయం పట్టిందన్నారు. 1 గ్రామ్ 900 మిల్లీలు వెండితో దీనిని తయారు చేసినట్లు తెలిపారు. ఈయన ప్రతిభను చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు.

## పైడిభీమవరం ఫార్మా కంపెనీల్లో పీసీబీ ఉన్నతాధికారుల తనిఖీలు



**రణస్థలం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

మండలంలోని పైడిభీమవరం పారిశ్రామికవాడలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీ పీసీబీ) ఉన్నతాధికారుల బృందం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. ఏపీ పీసీబీ మెంబర్ సెక్రటరీ ఎస్. శరవణన్, ఐఎఫ్ఎస్ నేతృత్వంలో విశాఖపట్నం జోనల్, శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయాల అధికారులు గురువారం 'ఆరోయాక్టివ్ ఫార్మా', 'డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్', 'అపిటోరియా యూనిట్-4' పరిశ్రమలను సందర్శించి పర్యావరణ నిబంధనల అమలు తీరును నిశితంగా పరిశీలించారు.

**ఆరోయాక్టివ్ ఫార్మాలో వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ పరిశీలన**

ఆరోయాక్టివ్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ పనితీరును ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. శుద్ధి చేసిన జలాలను సముద్రంలోకి విడుదల చేసే మెరైన్ పైప్‌లైన్ పంపింగ్ వ్యవస్థను, పంపుల సక్షన్, డిశ్చార్జ్ లైన్ల లాకింగ్ విధానాలను నిశితంగా పరిశీలించారు. కాలుష్య ఉద్గారాలను నిరంతరం పర్యవేక్షించే ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సెన్సర్ల పనితీరుపై ఆరా తీశారు.

**గ్రీన్ బెల్ట్ మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలి**

అనంతరం ఆరోయాక్టివ్ ఆవరణలో అభివృద్ధి చేసిన గ్రీన్ బెల్ట్ (హరితహారం) ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు పచ్చదనం పెంపునకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెంబర్ సెక్రటరీ ఎస్. శరవణన్ మాట్లాడుతూ పరిశ్రమల ఆవరణలో నాటిన ప్రతి మొక్కకూ తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా పరిశ్రమల సరిహద్దులు, పచ్చదనం



విస్తీర్ణాన్ని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. విశాఖపట్నం జోనల్ సీనియర్ ఎన్వి రాన్మెంటల్ ఇంజనీర్లు టి. సుదర్శన్, ఏ. రామారావు నాయుడు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. శ్రీనివాసరా వు, సీనియర్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ వీరేంద్ర కుమార్, శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. కరుణశ్రీ, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వి. వంశీ, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అంబరాన్నంటిన కొత్తమ్మ తల్లి జాతర

### - కిలోమీటర్లు పొడవునా పోటెత్తిన భక్త జన సందోహం





**కోటబొమ్మాళి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం నుండి గురువారం వరకు మడు రోజులు పాటు జరిగిన ఈ ఉత్సావాలు చివరి రోజైన గురువారం అత్యంత వైభవంగా ముగిసాయి. ఈ ఉత్సవాలు సందర్బంగా గురువారం వేకువజాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో క్యూలైన్లులో బారులు తీరి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. వేకువ జాము నుంచే భక్తులు వేలాది సంఖ్యలో కొత్తమ్మతల్లిని దర్శించుకొని మ్రొక్కుబడులను తీర్చుకున్నారు. కొత్తపేట జంక్షన్ నుండి కోటబొమ్మాళి వరకు రెండు కిలోమీటర్లు దారి పొడవున అడుగు వేయడానికి వీలు లేని విదంగా భక్తుల రద్దీ ఉండడంతో పాదచారులు, వాహనదారులు నానా అవస్థలు పడవలసి వచ్చింది. పోలీస్ శాఖ వారు ట్రాపిక్ కంట్రోల్ చేయడానికి పలు చోట్ల వాహనాలను పార్కింగ్ చేయించారు. పగటి పూట గ్రామంలో పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు భక్తులను అలరించాయి. స్థానిక రెడ్డిక వీదిలో గల కమ్మకట్టు చిన్నఅప్పలస్వామి ఇంటి నుండి అమ్మవారి జంగిడిని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు మద్య తీసుకురాగా మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి దండకం చదివి తల్లిని చల్లదనం చేసారు. మెయిన్‌రోడ్డులో పోస్టు ఆఫీస్ అవరణలో రైసు మిల్లర్ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజాపిత బ్రహ్మకూమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంకు చెందిన ఓంశాంతి వారు ఆద్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆలోచింపజేసాయి. రెండు కిలోమీటర్లు పొడవున పుట్‌పాత్ దుకాణాలు వెలవడంతో భక్తులు షాపింగ్ చేసుకోవడానికి మంచి అవకాశం కలగడంతో వారి వ్యాపారాలు బాగా జరిగాయి. ఈ సారి ఉత్సవాలకు ఎగ్జిబిషన్‌లో గల జైంట్‌వీల్, శాంతారా, టోరాటోరా, సలంబో, బ్రేక్ డ్యాన్స్‌తో పాటు స్విమ్మింగ్, రైలు, బెలూన్ వంటివి చిన్న పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో భక్తులు మడు రోజులు కూడా చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి అదిక సంఖ్యలో విచ్చేసారు. మొత్తం మీద ఈ సారి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే అమ్మవారికి దర్శించుకున్న భక్తులకు ఆలయకమిటి సభ్యులు 40వేలు మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్న

**కోటబొమ్మాళి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



కొత్తమ్మతల్లి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం కోటబొమ్మాళిలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.భారతీయ సంస్కృతిలో అన్నదానానికి అత్యంత విశిష్టమైన స్థానం ఉంది. ఆకలితో వచ్చిన వారికి ఆహారం అందించడం, భక్తులకు ఆప్యాయంగా అన్నప్రసాదం వడ్డించడం సాక్షాత్తూ దైవసేవగా భావిస్తారు. జాతరలు, ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అన్న వితరణ కార్యక్రమాలు భక్తిభావాన్ని చాటడమే కాకుండా సమాజంలో సేవాగుణాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపమనే నమ్మకానికి ప్రతీకగా నిలిచే అన్నదానం.. ఆకలిని తీర్చడంతో పాటు ఆత్మీయతను పంచుతుంది. కొత్తమ్మతల్లి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడంలో భాగంగా అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఉత్సవాల ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేస్తాయి. భక్తులకు సేవ చేయడం, వారి అవసరాలను గుర్తించి తోడ్పాటునందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతను గుర్తుచేస్తాయి. శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుండగా.. అన్న వితరణ వంటి కార్యక్రమాలు ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నాయి.కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ చిన్న గోవింద్, కళింగ వైశ్య చైర్మన్ బోయిన గోవిందరాజులు , నాయుడు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 20 ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్ ఖరారు

**సంతబొమ్మాళి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

సంతబొమ్మాళి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 20 ఎంపీటీసీ స్థానాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీవో బి.పార్వతీశం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో చిన్న తుంగాం ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించగా, దండు గోపాలపురం, కస్పా నౌపడ 2, లక్కీ వలస, పాలతలగాం, ఉమిలాడ ఎంపీటీసీ స్థానాలను బీసీ మహిళలకు కేటాయించారు. అలాగే మర్రిపాడు, భావనపాడు, బోరుభద్ర, గోవిందపురం బీసీ జనరల్‌కు కేటాయించారు. అలాగే హెచఎం పేట, కే లింగూడు, మేఘవరం, సంతబొమ్మాళి 2, నరసాపురం స్థానాలను అన్ రిజర్వుడ్ మహిళలకు కేటాయించారు. అలాగే వడ్డీ తాండ్ర, కే నౌపడ 1, మలగాం, సంతబొమ్మాళి 1, ఆర్ హెచ్ పురం, ఎంపీటీసీ స్థానాలను అన్ రిజర్వుడ్ ఆల్‌కు కేటాయించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు ప్రాప్తికి అభ్యర్థులు ఆయా స్థానాల్లో పోటీ చేయడానికి అర్హులని వివరించారు.

## అమ్మవారి కాలనీ పలు ప్రాంతాల్లో నీటిని పరిశీలించిన కమిషనర్

### బురద నీరు వస్తుండడంతో సిబ్బందిని ప్రశ్నించిన రామచంద్ర రావు



**రాజాం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న అమ్మవారు కాలనీలో గురువారం మంచినీళ్లు సరఫరా చేసే సమయంలో బురద నీరు వస్తుందన్న సమాచారం తెలుసుకొని హుటాహుటిన సిబ్బందిని అప్రమత్తం చేసి అమ్మవారి కాలనీలో ఇంటింటికి వెళ్లి మంచినీరును తనిఖీ చేశారు. మంచినీటి సరఫరాలో బురద నీరు వస్తున్నాదాన్న గమనించి సిబ్బందిని ప్రశ్నించారు. అలాగే మల్లయ్య పేట, మాదిగ వీధి, తదితర వార్డుల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి మంచినీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే మంచినీటి సరఫరాలో ఎటువంటి వ్యర్థాలు కానీ,మురికి, బురద నీరు కానీ సరఫరా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి నీళ్లు ట్యాంకులను శుభ్రం చేసే విధంగా సరి చూసుకోవాలని తెలిపారు. ఈ విధంగా సిబ్బంది చేయని యెడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పలు సూచనలు చేశారు. కమిషనర్‌తో పాటు ఏఈ, సూపర్వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

**కంచిలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

భారతరత్న, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కంచిలి మండల మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ ఇప్పిలి లోలక్ష్మి కృష్ణారావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ దేశాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలన్న కలాం సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కలాం ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

16vzm15:16vzm15.qxd 15-10-2026 22:17 Page 1



## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు గరివిడి విద్యార్థిని లక్ష్మి

గరివిడి, అక్టోబర్ 15, ప్రభాత వార్త:



శ్రీరాం నగర్(గరివిడి) ఉన్నత పాఠశాల విద్యార్థిని సింగపురపు లక్ష్మి అండర్ 14 విభాగంలోజాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యింది. ఈ మాసాంతం లో న్యూ ఢిల్లీ లో జరిగే జాతీయ పోటీల్లో లక్ష్మి పాల్గొనుంది. ఈ నెల 11 నుండి 13 వరకుస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కారంపూడి లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో లక్ష్మి అత్యుత్తమ ప్రతిభ కనబరచి,ప్రథమ స్థానాన్ని సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యింది. తమ పాఠశాల విద్యార్థి జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రదానోపాధ్యాయిని ఎం.నిర్మల, వ్యాయమ ఉపాధ్యాయులు ఎం.ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు బడిగంటి బంగార్రాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఆలమూరు సత్య శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వాండ్రంగి వెంకటేష్, విద్యార్థిని తండ్రి కామేష్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ఘనంగా జాతీయ మహిళా రైతు దినోత్సవ వేడుకలు




గరివిడి, అక్టోబర్ 15, ప్రభాత వార్త:

స్థానిక ఓం శాంతి కేంద్రంలో బ్రహ్మ కుమారి హేమలత ఆధ్వర్యంలో జాతీయ మహిళా రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా వ్యవసాయ సాగు దారులకు ఈ సందర్భంగా బ్రహ్మ కుమారి హేమలత దుస్సాలువతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా వక్తలు అన్నారు. మహిళాలోకం రైతులు గా రాణించడం అభినందనీయమని ఆమె అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి దేశాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మహిళా రైతులకు హేమలత పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు భోగాపురపు శ్రీదేవి, ఓం శాంతి కేంద్ర ప్రతినిధులు, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## గరివిడిలో అబ్దుల్ కలాంకి ఘన నివాళి



గరివిడి, అక్టోబర్ 15, ప్రభాత వార్త:

మాజీ రాష్ట్రపతి, భారత రత్న అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకుని స్థానిక ఓ ఫంక్షన్ హాలు సమీపంలో గల కలాం విగ్రహానికి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. గరివిడి సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలాం విగ్రహానికి సహాయ్ ప్రతినిధులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, కార్యదర్శి బమ్మిడి కార్తీక్, మాజీ డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలాం దేశానికి అందించిన సేవలను వక్తలు కీర్తించారు.

## లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో దుర్గాదేవి

శృంగవరపుకోట,అక్టోబర్15,ప్రభాతవార్త :



శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు గురువారం శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. ఈసందర్భంగా మండలంలోని భవానీనగర్ భవానీ మాత ఆలయంలో అమ్మవారిని లలిత త్రిపుర సుందరిదేవిగా ఘనంగా అలంకరించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక ఆలయం వద్ద గురు భవాని బుజ్జి ఆధ్వర్యంలో భవానీ స్వామి తంటపురెడ్డి భాస్కర్ రావు దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీ స్వాములు,భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం : టౌన్ సీఐ




సాలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

సాలూరు పట్టణంలోని యువకులు వాయిస్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి సమాజసేవ చేస్తున్నారు. గురువారం రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో ఉన్న కలాం విగ్రహానికి 95వ జయంతి వేడుకలు ఘణంగా జరిపారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ అప్పలనాయుడు చేతుల మీదుగా పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతు యువత కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకోవడం ఎలాగో భారతరత్న అబ్దుల్ కలాం జీవితం ఆదర్శమన్నారు. అంతేకాకుండా ఆయన అడుగుజాడల్లో నేటియువత నడిచి దేశానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. వాయిస్ ట్రస్ట్ అధ్యక్షుడు బెవర.నాగార్జున ఇంకా సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రామభద్రపురం , అక్టోబర్ 15,ప్రభాత వార్త:



స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ విష్ణు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరించే వారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ఎం రత్నం అధ్యక్షతన ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అజ్ రఫీ జాన్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తమ పరిధిలో నిబంధనల ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణమండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, వీఆర్వోలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోట మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

### స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా.. గెలుపు కోసం పార్టీల కసరత్తు

ఎల్.కోట, అక్టోబర్ 15, (ప్రభాతవార్త):

మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ ప్రకటించడంతో స్థానిక రాజకీయాల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగినట్లయింది. ఈ ఎన్నికలు రానున్న సాధారణ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు గెలుపోటములపై లెక్కలు వేసుకుంటున్నారు. మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలుఉండగా, వీటిలో 16 పంచాయతీల సర్పంచ్ స్థానాలు మహిళలకు కేటాయించారు. ఎల్.కోట తలారి, తామరాపల్లి, దాసుళ్లపాలెం గ్రామ పంచాయతీలను ఎస్సీ అభ్యర్థులకు రిజర్వు చేశారు. మిగిలిన పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు రిజర్వేషన్లు కేటాయించారు. ఆయా గ్రామాల్లో ప్రకటించిన రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్తుపై అంచనాలు వేసుకుంటున్నారు. ఇక ఎల్.కోట ఎంపీపీ స్థానం అన్‌రిజర్వుడ్ మహిళకు, జడ్పీటీసీ స్థానం బీసీ జనరల్‌కు కేటాయించినట్లు సమాచారం. దీంతో ఈ రెండు పదవులకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల్లో ఆసక్తి నెలకొంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఇప్పటికే ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుండగా, మరోవైపు టీడీపీ కూటమి తరపున ఎవరెవరు బరిలోకి దిగుతారన్నది ఉత్కంఠగా మారింది. గ్రామస్థాయిలో బలమైన నాయకులను ఎంపిక చేసేందుకు ఆయా పార్టీల ముఖ్య నాయకులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలోని 31 గ్రామ పంచాయతీలతో పాటు 15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ సందడి పెరుగుతోంది. ఓటర్ల మద్దతు ఎవరికి ఉందో తెలుసుకునేందుకు నాయకులు, ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గ్రామస్థాయి ఎన్నికల ఫలితాలు పార్టీల బలాబలాలను ప్రతిబింబించడమే కాకుండా, భవిష్యత్తు సాధారణ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మండలంలో ఎవరి బలం ఎంత? ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారు? ఎవరు విజయం సాధిస్తారు? అన్నది ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం గెలుపే లక్ష్యం.. తగ్గేదే లేదు"అన్న ధోరణిలో ప్రధాన పార్టీల నాయకులు ముందుకు సాగుతున్నారు..

## ఎల్.కోట మాజీ సర్పంచ్ సంగం నాగమణి వైసీపీలో చేరిక

### భర్త సంగం గోవిందతో పాటు 150కి పైగా కుటుంబాలు ..

లక్కవరపుకోట, అక్టోబర్ 15 (ప్రభాత వార్త):

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ లక్కవరపుకోట మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఎల్.కోట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సంగం నాగమణి, ఆమె భర్త సంగం గోవిందతో పాటు 150కి పైగా కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సమక్షంలో గురువారం ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, సోషల్ మీడియా అధ్యక్షుడు యడ్ల కిషోర్, మాజీ సర్పంచులు జామి అప్పలరాజు, ఏడువాక రాజా కిషోర్, కొట్యాడ మహేష్, తూర్పాటి సోంబాబు, తూర్పాటి శివాజీ, మండల యూత్ అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**టీడీపీకి రాజకీయంగా ఎదురుదెబ్బ?**

ఎల్.కోట మేజర్ పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పరిచయాలు, ప్రజల్లో గుర్తింపు ఉన్న సంగం గోవింద వైసీపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సొంత నియోజకవర్గంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో ఈ పరిణామం టీడీపీకి కొంత రాజకీయ నష్టం కలిగించే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. దీని ప్రభావం మండలంలోని ఇతర స్థానాలపైనా పడవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా టీడీపీతో అనుబంధం కొనసాగించిన సంగం గోవింద పార్టీని వీడటానికి . వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన కొందరు నాయకుల వ్యవహారశైలి, గ్రామ అభివృద్ధి పనుల విషయంలో నెలకొన్న విభేదాలు పార్టీ మార్పునకు దారితీశాయని వారి వాదన. మొత్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎల్.కోటలో చోటుచేసుకున్న ఈ రాజకీయ పరిణామం రానున్న రోజుల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ చేరికల ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు ఉంటుందో వేచి చూడాల్సిందే.

## స్నేహపూర్వకమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి

బొండపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను షెడ్యూల్ విడుదల చేయడంతో రాజకీయ కక్షలతో గ్రామంలోని స్నేహపూర్వక వాతావరణంను పాడుచెయ్య వద్దని, ప్రజలు స్వేచ్ఛ గా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ నడుచుకో వాలని బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో నిర్వహించిన 'సద్భావన' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ పిలుపునిచ్చారు. బొండపల్లి పోలీసులు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ – స్థానిక సంస్థలకు ఎన్నికలు కారణంగా గ్రామాల్లోని రాజకీయ కక్షలకు, తగాదాలకు, వివాదాలకు ప్రజలందరూ దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ఎ.వి.లీలారావు, బొండపల్లి ఎస్ఐ యు.మహేష్, గజపతినగరం ఎస్ఐ కే.కే.కే.నాయుడు, తాశీల్దారు రాజేశ్వరరావు, ఎం.పి.డి.ఓ. శ్రీనివాసరావు, గొట్లాం గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్



విజయనగరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన 2026 స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల షెడ్యూల్ ను వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం వేర్వేరు తేదీలను నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారుతో రాజకీయ సందడి

వేపాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

ఎంపీటీసీ ,సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రకటన విడుదల కావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. పలు ఎంపీటీసీ స్థానాలను మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాన్ని బీసీ మహిళకు, ఎంపీపీ స్థానాన్ని జనరల్ కేటగిరీకి రిజర్వు చేశారు.

**ఎంపీటీసీ స్థానాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.**

కుమ్మపల్లి – జనరల్ మహిళ, బొద్దాం–బీసీ మహిళ, నీలకంఠరాజుపురం–జనరల్ మహిళ, వావిల పాడు – జనరల్ మహిళ, వేపాడ –జనరల్ మహిళ, సోంపురం–బీసీ, దబ్బిరాజుపేట–జనరల్ మహిళ, పాటూరు – జనరల్, సింగరాయి–బీసీ, అరిగిపాలెం–బీసీ మహిళ, వల్లంపూడి – బీసీ, బానాది – ఎస్సీ, గుడివాడ – ఎస్టీ, కొండగంగుపూడి – జనరల్ కేటగిరీకి కేటాయించినట్టు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటిం చారు. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఆయా గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల్లో ఆసక్తి నెల కొంది. తమకు అనుకూలమైన రిజర్వేషన్ రావడంతో పలువురు అభ్యర్థులు పోటీకి సిద్ధమయ్యే అవకాశ ముంది. మరి కొంతమందికి అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో నిరాశలో మునిగి డీలా పడిపోయారు.

## బొబ్బిలి పురపాలక నామినేషన్ 16న ప్రారంభం

బొబ్బిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

బొబ్బిలి పురపాలక సంఘం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు, 2026లో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని వార్డులకు చైర్ పర్సన్ కు సంబంధించి నామినేషన్ లును తేదీ. 16.10.2026 నుండి తేదీ.18-10-2026 వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటలు వరకు పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హల్ నందు స్వీకరించ బడును. కావున, పోటీ చేయదలచిన అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా తమ నామినేషన్లను సంబంధిత నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అభ్యర్థి ప్రతిపాదిత వ్యక్తితో కలుపుకొని ముగ్గురిని మాత్రమే అనుమతించబడును.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, నియోజకవర్గ పరిశీలకుడు, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. నెల్లిమర్ల నగర పంచాయతీలో చైర్పర్సన్ పదవికి, కౌన్సిలర్ పదవులను, ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవులను కోరుకుంటున్న వారి నుంచి బయోడేటాలను స్వీకరించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి బయోడేటా పరిశీలించి, పార్టీకి కష్టపడిన వారికి, ప్రజల్లో పలుకుబడి ఉన్నవారికి, గెలుపు గుర్రాలకే అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్ ,మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనందకుమార్ , కంది చంద్రశేఖర్, కర్రోతు సత్యనారాయణ ,గేదెల రాజారావు, నగర పంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు , ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్ , బొంతు వెంకటరమణ, అట్టాడ శ్రీధర్, తాడి సత్యనారాయణ, అవనాపు సత్యనారాయణ, పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పదవిపై కాటమనేని సుప్రియ ఆసక్తి

### రాజకీయ రంగంలో అడుగు పెట్టేందుకు ముందుకు

### తాత నారాయణరావు వారసురాలుగా గుర్తింపునకు ప్రయత్నం

నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండల తెలుగుదేశం పార్టీ పూర్వపు లెజెండరీ లీడర్, మండల కమిటీకి సుదీర్ఘకాల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ స్వర్గీయ కోటపాటి నారాయణరావు మనమరాలు ( కుమార్తె రజిత కుమార్తె ), విద్యాధికురాలు కాటమనేని సుప్రియ రాజకీయాల్లోకి వచ్చేందుకు ఉవ్విళ్ళూరుతోంది. నెల్లిమర్ల మండల పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ మహిళకు ప్రభుత్వం కేటాయించడంతో ఆమె ఎంపీపీగా గెలిచి తన తాత స్వర్గీయ నారాయణరావు రాజకీయ వారసురాలుగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటున్నది. బీటెక్, ఎంబీఏ విద్యను అభ్యసించి ఆస్ట్రియాలో ఉద్యోగ విధులు నిర్వర్తించిన సుప్రియ తొలి నుంచి రాజకీయాల వైపు ఆసక్తి కనపరుస్తోంది. తన చిన్నప్పుడే తన తాత స్వర్గీయ నారాయణరావు ప్రదర్శించిన రాజకీయ సమర్థత, ప్రజలకు అందించిన సేవలు పట్ల ఆకర్షితురాలై, ప్రజాసేవ పట్ల అవగాహన పెంచుకున్న సుప్రియ తాజాగా ఎంపీటీసీ బరిలోకి దిగి, అనంతరం ఎంపీపీ స్థానాన్ని చేరుకోవాలని సంకల్పంతో ఉంది. తండ్రి కాటమనేని బాలాజీ క్లాస్ 1 కాంట్రాక్టర్‌గా మండల ప్రజలకు సుపరిచితులు. తల్లి రజిత ఉపాధ్యాయురాలిగా, ప్రస్తుతం డైట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై ఉన్నారు. మేనమామ తిరుపతిరావు, పద్మలత దంపతులు గత 40 ఏళ్లుగా రాజకీయ రంగంలో ఉంటూ రామతీర్థం ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఒకసారి సర్పంచ్ పదవిని కూడా నిర్వర్తించారు. తనకు ఈసారి ఎంపీపీ అభ్యర్థిత్వాన్ని అధిష్టానం బలపరచాలని, పార్టీ అధినేతల ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటానని సుప్రియ చెబుతున్నారు. పార్టీ పెద్దలు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## ఎల్.కోటలో అంబరాన్నంటిన దుర్గమ్మ అంబలం పూజలు



లక్కవరపుకోట, అక్టోబర్ 15, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ బీసీ కాలనీలో ఉన్న బంగారమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని దేవీ పీఠం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన దుర్గమ్మ తల్లి అంబలం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలో తొలిసారిగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కాజోస్యుల శ్రీహరిశర్మ, ఇతర పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగితేలారు. దేవీ పీఠం గురుస్వామి కొమ్మోజు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భవానీ మాలధారులు అమ్మవారి కీర్తనలకు పరవశించి భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేశారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. భవానీ మాలధారులకు అవసరమైన కైంకర్యాలు, ప్రసాద వితరణ ఏర్పాట్లను ఎల్.కోట మాజీ సర్పంచ్ సంగం నాగమణి--గోవింద్ దంపతులు చేపట్టారు. ఈ సందర్భంగా భవానీ మాలధారులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో తొలిసారిగా అంబలం పూజలు నిర్వహించడంతో గ్రామస్థులు, భవానీ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల రాకతో బీసీ కాలనీలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## డ్రోన్ స్ప్రేయింగ్‌తో రైతుకు లాభదాయకం



బొబ్బిలి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం (రావెప్)లో భాగంగా ఏరువాక కేంద్రం విజయనగరం వారి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల నైరా విద్యార్థులు డ్రోన్ స్ప్రేయింగ్ పై మెట్టవలస రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్‌తో ఎరువులు,పురుగుమందులు పిచికారి చేసుకోవడం వలన సమయం, ఖర్చు ఆదా అవ్వడమే కాకుండా సంప్రదాయ స్ప్రేయింగ్ పద్ధతి కంటే మెరుగ్గా పంట యాజమాన్యం చేయవచ్చని సాంకేతికంగా, యాంత్రీకరణ ద్వారా వ్యవసాయాన్ని లాభదా యకంగా మార్చవచ్చని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల నైరా విద్యార్థులు త్రివేణి, హరిని మౌనశ్రీ, ప్రీతి ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

